# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 16 : జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల ఆవరణ, మూత్రశాలలు, తరగతి గదులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయంలో బాలికలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల శుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, ప్రతిరోజు విద్యాలయ పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 16 : ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం అప్పపల్లి, ఆర్ ఆర్ కాలనీ నందు మహిళా శక్తి పథకంలో ఎంటర్ప్రైజెస్ విభాగంలో గుర్తించిన యూనిట్ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అగతాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇందులో స్త్రీ నిధి, బ్యాంక్ ద్వారా డైరీ, పెరటి కోళ్లు, మదర్ ఈట్, సోలార్ కుసుమ్ యూనిట్, న్యూ ఎంటర్ప్రైజెస్, కిరాణం, గిర్ని పలు అంశాలపై చర్చించి యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. డైరీ, ఫిషరీస్, సోలార్ కుసుం ( హౌస్ ఓల్డ్ పర్పస్) మీసేవ సంబంధించి 2, 3 రోజుల్లో లబ్ధిదారులందరికీ అవగాహన సదస్సు, ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎ . పి.ఎం. శ్రీనివాస్, స్త్రీ నిధి ఆర్. ఎం. శ్రీనివాస్, మేనేజర్ హోక్టు, సి.సి. లు సురేందర్, హనుమంతు,శంకర్, వి . ఓ.ఎ. కవిత, వి.ఓ. ఓ.బి. పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కల పంపిణీ



చెన్నూర్ : మొక్కలు నాటుతున్న మున్సిపాలిటీ కమిషనర్, కౌన్సిలర్లు

కౌటాల, జూలై 16 : వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం అధికారులు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఏపీవో పూర్ణిమ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి క్రిష్ణ, ఈసి సంతోశ్, తదితరులున్నారు.

బెల్లంపల్లి, జూలై 16 : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, కన్నాల బస్తీలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ జక్కుల శ్వేత ముఖ్య అతిథిగా హాజరై బస్తీవాసులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంగీత, పర్యావరణ ఇంజనీర్ సంతోష్, టీఎంసీ దుర్గయ్య ఉన్నారు.

చెన్నూర్, జూలై 16 : వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద బుద్ధారం రహదారికి ఇరువైపుల మున్సిపాలిటీ కమిషనర్, కౌన్సిలర్లు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజోద్దిన్, కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, జూలై 16 : వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భాగస్వాములు కావాలని క్యాతనపల్లి మున్సి పాలిటీ కమిషనర్ ఎన్ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా 10వ వార్డులోని కుర్మపల్లి గాంధారి కాలనీ రోడ్డుకు ఇరువైపుల 300 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మందమర్రి, జులై 16 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మందమర్రి మున్సిపల్ కమీషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు విద్యానగర్‌లో మంగళవారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సుమతి, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎండి.సోహెలొద్దీన్, వార్డు ఆఫీసర్లు రాజన్న, దుర్గం శ్రీనివాస్, దుర్గాప్రసాద్, బిల్ కలెక్టర్లు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, మెప్మా టీఎంసీ రఘురాం పాల్గొన్నారు.

## ఘనంగా పీరీల ఊరేగింపు



జన్నారంలో పీరీలను ఊరేగిస్తున్న భక్తులు

జన్నారం, జూలై 16 : మండలంలోని కిషాపూర్, కామన్‌పెల్లి, పొనకల్ గ్రామాల్లో మొహరం పండుగ సందర్భంగా అయాగ్రామాల్లో ఏర్పాటు చేసిన పిరీలను తీసుకువచ్చి పలువీధులలో ఉరేగింపు నిర్వహించాగా భక్తులు పిరీలకు పూజలు చే కొబ్బరదండలను వేసి కట్నకాలు ఇచ్చి మొక్కులను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో అయాగ్రామాల భక్తులు పాల్గొన్నారు.

వాంకిడి, జూలై 16 : మండలంలో కుల మాతాలకు అతీతంగా పీర్ల పండుగను తొమిదో రోజు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని పీర్ల చావిడి వద్ద పీర్ల గుండం ఏర్పాటు చేశారు. పీర్ల ఊరేగింపూ కార్యక్రమం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా మండలంలోని పలు గ్రామాల్లో పీర్ల చావిడి వద్ద 11రోజుల పాటు వేడుకలు నిర్వహింస్తారు.

కెరమెరి, జూలై 16 : మొహర్రం వేడుకలను భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు పీరీలకు తోచిన నగదుతో ముడుపులు కట్టి మొక్కులను చెల్లించారు

### గోరింటాకు సంబురాలు

మంచిర్యాల అర్బన్, జూలై 16 : కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు ఆషాఢ మాసం పురస్కరించుకొని మంగళవారం మహిళలు గోరింటాకు సంబరాలను కమ్మ సంఘం కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కొల్లి భారతి, వడ్డే ఉమాదేవి, బోతనపల్లి లక్ష్మి, గంగవరపు వసంత, గొడవర్తి వీరవేణి, వేనిగల్ల కల్పన, గంగవరపు వరలక్ష్మి, చుండూరి అంజమ్మ, గద్దె శ్రీదేవి, మాధవి, సుజాత, మేడసాని ధనలక్ష్మి, గంగవరపు నాగరాజీ, జ్యోతిదరి, ఝాన్సీ దరి ఉన్నారు.

### రిలే నిరాహారదీక్ష చేపడుతాం

తిర్యాణి, జూలై 16 : ఆదివాసీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని లేని యడల ప్రభుత్వ కార్యాలయాల ఎదుట రిలే నిరహార దీక్ష చేపడతామని తుడుందెబ్బ డివిజన్, మండలాధ్యాక్షులు గెడం సుభాశ్, తోడసం భాస్కర్ అధికారులు, ప్రజాప్రతినిధులకు హెచ్చరించారు. మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యంగా మండల కేంద్రం నుంచి అతి మారుమూల గిరిజన గ్రామాలైన మంగీ, అలాగే గుండాల, గోపెరకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు వెడ్మ భగవంత రావు, ఆత్రం గోపాల్, మండల ఉపాధ్యాక్షులు కోట్నాక భారిక్‌రావు, ప్రధాన కార్యదర్శి రాయిసిడాం వినోద్,గౌరవ అధ్యక్షులు కోట్నాక గణపతి,రాయిసెంటర్ సర్‌మేడీ మడావి శ్రీరాములు పాల్గొన్నారు.

### ఇంధానిలో 'ఫ్రైడే డ్రైడే'

వాంకిడి, జూలై 16 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్ సూచించారు.'ఫ్రైడే డ్రైడే'కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంధానిలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులు ఇళ్లలో చెత్తను ఎప్పటి కప్పుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఏడబ్ల్యుటి చంద్రకల,ఏఎన్ఎం కాంత,ఆశావర్కర్లు గంగూబాయి,కమల ఉన్నారు.

### సీసీ కెమెరాలపై అవగాహన

దండేపల్లి, జూలై 16 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్ఐ ఉదయ్‌కిరణ్ అన్నారు. దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమె రాలపై అవగాహన కల్గించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపా డేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని ఆయా గ్రామాల మాజీ ఎంపీటీసీలు ఉన్నారు.

### జోరు వాన

పెంచికల్ పేట్, జూలై 16 : మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం నుంచి జోరుగా వాన కురిసింది. దీంతో పత్తి సాగుకు, వరి విత్తనాలు నాటేందుకు ఈ వాన రెండు పంటలకు అనువుగా ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చీటింగ్ కేసులో ఒకరి అరెస్ట్

జగిత్యాల, జూలై 16 : కొద్ది రోజులుగా ఫేక్ ఫోన్‌పే ఫ్రాడ్స్ కలవరపెడుతున్నాయి. మహిళలు నడిపించే షాపులను టార్గెట్ చేసి, చీరలో.. మరే వస్తువో కొని.. డబ్బులు పంపానని ఫేక్ మెసేజ్ చూపి గాయబ్ అవుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి తరహాలోనే మోసానికి పాల్పడిన ఓ వ్యక్తిని తాజాగా జగిత్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. అందుకు సంబంధించిన వివరాలను టౌన్ సీఐ వేణుగోపాల్ వెల్లడించారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన రామగిరి సురేశ్ నయా మోసానికి తెరతీశాడు. శుక్రవారం నంబర్‌ప్లేట్ లేని పల్సర్‌పై జగిత్యాలలో ఒక బట్టల షాపునకు వెళ్లాడు. ₹2200 విలువైన మూడు చీరెలను కొనుగోలు చేశాడు. తన వద్ద నగదు డబ్బులు లేవని, ఫోన్‌పే చేస్తానని చెప్పాడు. అలాగే తనకు డబ్బులు అత్యవసరం ఉందని మరో ₹7800 తీసుకున్నాడు. మొత్తం ₹10 వేలు పంపిస్తానని చెప్పాడు. స్కానర్‌తో పంపితే రావడం లేదని, ఇంకో ఫోన్ నెంబర్ చెప్పాలని యాజమానురాలిని అడిగాడు. ఆమె మరో నంబర్ చెప్పడంతో డబ్బులు పంపించానని ఫేక్ మెసేజ్ చూపించి ఉడాయించాడు. తన భర్త వచ్చిన తర్వాత ఫోన్‌పేలో డబ్బులు వచ్చాయా..? అని అడగ్గా.. రాలేదని చెప్పడంతో మోసపోయామని గ్రహించారు. ఆదివారం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం విద్యానగర్ బైపాస్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న సురేశ్‌ను పట్టుకుని విచారించారు. అతని వద్ద నుంచి ₹5వేలు నగదును రికవరీ చేసి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రెబ్బెన, జూలై 16 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం అకస్మీకంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు, వార్డులు, మందుల గది, రిజిస్టర్‌లు, పలు రకాల రికార్డులను పరిశీలించారు. వ్యాధుల నివారణ, వైద్య సేవలపై వైద్యులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారం, డిప్యూటి డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్, జిల్లా పంచాయితి అధికారి భిక్షపతి, మండల వైద్యాదికారి సుజిత్, డాక్టర్ మోహన్, కమ్యూనిటి హెల్త్ అఫీసర్ వెంకటేశ్వర్లు లతో పాటు సిబ్బంది ఉన్నారు.

### దివ్యాంగులకు బస్‌పాసులు

దహెగాం, జూలై16 : దివ్యాంగులకు బస్ పాసులు అందించేందుకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగుల నుంచి దరఖాస్తులు తీసుకున్నామని ఎంపీడీవో రాజేందర్ అన్నా రు. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయా ణం చేసేందుకు బస్‌పాసులను అందించడం జరుగుతుందన్నారు. మంగళవా రం 70 మంది నుంచి దరఖాస్తులు వ చ్చాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీవో చంద్రశేఖర్,ఆర్టీ అధికారి దర్గం తులసిరామ్, దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు ఇప్ప రవిశంకర్ పాల్గొన్నారు.

## గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ 18న రాజ్‌భవన్ ముట్టడి

శ్రీరాంపూర్, జూలై 16: సింగరేణి గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18న హైదరాబాద్ రాజ్‌భవన్ ముట్టడి, ధర్నా కార్యక్రమం నిర్వహిండం జరు గుతుమదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యర్శి మం దా నర్సింహారావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాం పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్‌భవన్ ముట్ట డి, ధర్నాకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే సింగరేణికే గనులు కేటాయించాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఉండి కూడా గనులను ఇతర సంస్థలకు ఇచ్చే కుట్ర జరగడం అంటే మనవాడితో మన పొట్ట కొట్ట డంమే అన్నారు. వెంటనే గనుల వేలాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**అనుమతుల నిరాకరణలో కుట్రకోణం**

శ్రీరాంపూర్ ఆర్కే 7గనిలో ఉత్పత్తికి అనుమతి ఇవ్వక పోవ డంలో యాజమాన్యం, ప్రభుత్వాల ఓసీపీ చేసే కుట్రకోణం దాగి ఉందని నర్సింహారావు ఆరోపిం చారు. ఇది కావాలని ఓసీపీ చేసే కుట్ర కోసం, కార్మికులను బదిలీ చేయాలని చూడడమేనని ఆరోపించారు. ఈ సమావేశంలో సీఐ టీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, బ్రాంచి అధ్యక్షుడు బాలాజీ, కార్యదర్శి శ్రీనివాస్, నాయ కులు భూపాల్, చంద్రశేఖర్, నరేష్, లక్ష్మణ్, సురేష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## తవ్వాల్సింది ఒకచోట..తవ్వింది మరోచోట

- ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యంతో ఫిష్ పాండ్‌కు నిధులు వృథా
- తన భూమిలో గుంతలను పూడ్చాలని రైతు విన్నపం



తాండూర్‌లో భీమ సరోజన పట్టా భూమిలో తవ్విన ఫిష్ పాండ్

తాండూర్, జూలై 16 : ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో నిధులు వృథాతో పాటు రైతుకు నష్టం కలిగించిన ఘటన తాండూరు మండలం కాసిపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరిగింది. కాసిపేట గ్రామ పరిధిలోని రంగ సముద్రం చెరువు శిఖం భూమిలో రూ.9లక్షల వ్యయంతో ఫిష్ పాండ్ పనులు చేపట్టారు. ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యంతో చెరువు శిఖం భూమిలో కాకుండా పట్టాదారు బీమ సరోజనకు చెందిన సర్వే నంబర్ 11లోని స్థలంలో ఫిష్ పాండ్ నిర్మించారు. పని చేసిన కూలీలకు రూ.1.80 లక్షల బిల్లులు కూడా చెల్లించారు. తన భూమిలో ఫిష్ పాండ్ తవ్వుతున్నారని తెలుసుకున్న రైతు వచ్చి ఆందోళనకు దిగడంతో సర్వేయర్ ను పిలిపించి సర్వే చేయించారు. ఆ భూమి చెరువు శిఖం భూమి కాదని, పట్టాదారుకు చెందినది అని తెలిసింది. తవ్విన గుంతలను పూడ్చేయిస్తామని అధికారులు చెప్పి..నెలలు గడిచినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. ఈ విషయంపై ఉపాధి హామీ సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం గమనార్హం. ఈ విషయమై ఎంపీడీవో పీ శ్రీనివాస్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా పొరపాటు జరిగింది వాస్తవమేనని, రైతుకు సరైన న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. నిధులు వృథా చేసిన అధికారుల నుంచి రికవరీ చేస్తామని తెలిపారు.



గేట్లు ఎత్తడంతో ప్రాజెక్టు నుంచి దిగువకు వెళ్తున్న వరద

### కుమ్రం భీం ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 16: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం రాత్రి అడ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 243 మీటర్లు కాగా ప్రస్తుతం 237.9 మీటర్లకు చేరింది. 4, 5 నంబర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### రేషన్‌కార్డు నిబంధన తొలగించాలి

వాంకిడి,జూలై 16:రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధన తొలగించాలని తెలంగాణ రైతుబంధు సమితికో-ఆర్డినేటర్(పీఏఎంసీ చైర్మన్)జబోరే పెంటు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం సమావేశం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనల వల్ల అనేకమంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రైతులు యాదవ్,రాజేశ్వర్,గణపతి,బానూరావు ఉన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

- ఇంటి పై అమర్చిన 11కేవీ లైన్
- పట్టించుకోని అధికారులు



దాగామ మల్లయ్య ఇంటి పైనుంచి 11కే వీ లైన్

కాగజ్‌నగర్ రూరల్, జూలై 16: కాగజ్‌నగర్ మండలంలోని పాత సార్సల గ్రామంలో దాగామ మల్లయ్య ఇం టి పై నుంచి 11కేవీ లైన్ ఉంది. విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని అధికారులకు తెలిపాడు. పోల్స్ వేస్తామని హామీ ఇచ్చి 3పోల్స్ తెచ్చారు కాని వేయకుండ పాత పోల్‌కు గత సోమవారం కరెంట్ వైర్లు భిగించారని దాగామ మల్లయ్య తెలిపాడు. దీంతో ప్రమాదం పొంచి ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరాడు. సోమవారం ఏఈని వివరణ అడుగగా హెల్పర్స్ లేరు వచ్చాకా అడిగి చేస్తా అని సమాదానం ఇచ్చారు. ఎప్పుడూ అదే సమాదానం చేప్తున్నారు కానీ పోల్స్ మాత్రం వేస్తలేరు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని బాధితుడు కోరుతున్నాడు.

### ప్రైవేట్ దవాఖానలో నిబంధనలు పాటించాలి


మంచిర్యాల అర్బన్, జూలై 16 : ప్రైవేట్ దవాఖానలో నిబంధనలు పాటించాలని మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.అనిత అన్నారు. మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రత్యేక వైద్య నిపుణులు, ఎండి. ఫిజిషియన్లు, 23 ఆసుపత్రుల వైద్యులతో సమీక్ష నిర్వహించి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ .. జిల్లాలో సీజనల్ వ్యాధులు, కీటకజనిత వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, అంటు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే జ్వర బాధితులు వివరాలు రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేసి ప్రతి రోజు వివరాలను జిల్లా కార్యాలయంలో సమర్పించాలని, డెంగ్యూ పై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై ప్రజలకు వివరించాలని, ప్రభుత్వ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, టీ – డయాగ్నోస్టిక్ హబ్లో ఎలిసా పరీక్ష నిర్వహించిన తరువాతనే డెం గ్యూగా నిర్ధారణ చేయాలని తెలిపారు. స్కాని ంగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ వివరాలు తెలుపరాదన్నారు. డెమో వెంకటేశ్వర్లు, డీడీఎం ప్రవళిక, వైద్యులు ఉన్నారు.

### 54 వాహనాలు సీజ్, 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

మంచిర్యాల అర్బన్, జూలై 16 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహిచి 54 వాహనాలను సీజ్ చేసినట్లు, 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలను, సీజ్ చేసి మంచిర్యాల పోలీస్ స్టేషన్ తరలించినట్లు పేరొన్నారు. 50 మందికి కౌన్సెలింగ్ ఇచ్చి మరుసటి రోజు స్టేషన్‌కు రమ్మన్ని సూచించారు.

### నూతన ఐచర్ ట్రాక్టర్ ఆవిష్కరణ

మంచిర్యాల అర్బన్, జూలై 16 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐచర్ ట్రాక్టర్ షోరూం రాజరాజేశ్వర ఏజెన్సీలో నూతన ఐచర్ ట్రాక్టర్ 480 ఫోర్ వీల్ డ్రైవ్ ప్రైమా జీ3 మోడల్‌ను మంగళవారం ఐచర్ సీనియర్ వైస్ ప్రెసిండెట్ సతీష్ మాదిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను సులభతరం చేయడానికి ఈ నూతన ఐచర్ ట్రాక్టర్ 480 ఫోర్ వీల్ డ్రైవ్ ప్రైమా జీ 3 ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంఏ రాము, రాజరాజేశ్వర ఏజెన్సీస్ ప్రొప్రేటర్ పుల్లారావు, స్థానిక రైతులు, ఫైనాన్సియర్స్, రాజరాజేశ్వర ఏజెన్సీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాక్టర్‌ను ఆవిష్కరిస్తున్న సతీశ్ మాదిరాజు

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చెన్నూర్, జూలై 16 : వర్షకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ గంగాధర్ అన్నారు. పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో మంగళవారం సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయిని శ్యామల, గర్రెపల్లి శాంతారాణి, హెచ్చ్‌ఈవో జగదీష్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు కట్ట పోచమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

మంచిర్యాల అర్బన్, జూలై 16: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడలో గల కట్టపోచమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు నల్ల కోటమ్మ లక్ష్మయ్య చారిటాబుల్ ట్రస్ట్ చైర్మన్,13 వ వార్డు కౌన్సిలర్ నల్ల శంకర్ తెలిపారు. మంగళవారం కట్ట పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 150 ఏళ్ల చరిత్ర గల పోచమ్మ ఆలయం ఎంతో ప్రసిద్దిగాంచిందని అన్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కట్ట పోచమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక హనుమాన్ సాయి ఆలయం నుంచి కట్ట పోచమ్మ ఆలయం వరకు బోనాలతో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమాన్ సాయి ఆలయ పూజారి సాంగర్స్ సంతోష్ శర్మ, ట్రస్ట్ సభ్యు లు ఉస్కమల్ల శంకర్, ఇసంపల్లి శ్రీనివాస్, మల్లేష్, నాగరాజు, సురేష్, చంటక్క ,సాంబ లక్ష్మి, జెట్టి శంకర్, శ్రీదేవిపాల్గొన్నారు.

### కేజీబీవీలో వైద్య శిబిరం

కౌటాల, జూలై 16 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైనా వారికి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపివో మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయిక్రిష్ణ, ఎస్‌వో పవిత్ర, హెచ్ఈవో శైలేందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

### ఆషాఢమాసం మొక్కులు

రెబ్బెన, జూలై 16 : మండలంలోని ఇందిరానగర్‌లో కొలువైన శ్రీ కనకదుర్గదేవి స్వయంభూ మహంకాళి ఆలయంలో మంగళవారం భక్తులు ఆషాఢ మాసం మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి భక్తులు ఓడి బియ్యం, పట్టు వస్త్రాలు, నైవేధ్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఉచిత వైద్య శిబిరం

రెబ్బెన, జూలై 16: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హైద్రాబాద్ మాతా రీసెర్చ్ సెంటర్‌కు చెందిన ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

### రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్

పెంచికల్ పేట్, జూలై 16 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులు వానకాలం పంటలు, ఎరువుల యజమాన్యంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించామని ఏడీఏ రాజు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వరి పంటలు, పత్తి సాగు విధానం ఏ పంటకు ఏ విధంగా ఎరువులు పిచికారి మందులు వాడే విధానంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీవిద్య,లావణ్య, శివ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 17: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆసిఫాబాద్ సీఐ సతీష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళా బృందం ద్వారా సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్వర్, పోలీసు కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

### అవగాహన సదస్సు

కాగజ్‌నగర్ రూరల్, జూలై 16 : కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో గల అరుణోదయ హై స్కూల్ కాగజ్‌నగర్ నందు జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావు మరియు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు శ్రీ.ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ గారి పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులకు కాగజ్‌నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు రమాదేవి గారు మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైన గురి అయినట్లయితే వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది,షీ టీం సభ్యులు రమాదేవి,సునిత పాల్గొన్నారు.

### పారిశుధ్య పనుల పరిశీలన

కెరమెరి, జూలై 16 : మండలంలోని ఝరి, మోడి గ్రామంలో జీపీ కార్మికులు చేస్తున్న పారిశుధ్య పనులను మంగళవారం ఎంపీడీవో మహ్మద్ అజ్జద్ పాషా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతి రోజు గ్రా మాల్లో చెత్త చెదారం లేకుండా శుభ్రత పాటించేలా దినచర్య పనులు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వాజీద్ ఉన్నారు.